జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

సోమవారం | 8-07-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 66 పేజీలు: 4 వెల : రూ.7





## వైసీపీ శ్రేణుల.. ఇసుక దందా!

* దంపాక ఇసుక రేవు నుంచి ఇసుక తరలింపు
* అడ్డుకున్న టీడీపీ శ్రేణులు
* పోలీసులకు సమాచారం
* మూడు లారీలు సీజ్

**శ్రీకాకుళం/జలుమూరు, జులై 7 (వార్త):** జలుమూరు మండలంలోని దంపాక ఇసుక రేవు నుంచి అక్రమంగా ఇసుకను తరలించేందుకు శనివారం అర్ధరాత్రి వైసీపీ శ్రేణులు సిద్ధమవ్వగా టీడీపీ శ్రేణులు అడ్డుకున్నారు. గుట్టుచప్పుడు కాకుండా వైసీపీ నేతల ఇసుక దందా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. పది లారీలు, యంత్రంతో కలిసి అర్ధరాత్రి సమయంలో దంపాక ఇసుక ర్యాంపు వద్దకు లారీలు చేరుకున్న సమాచారం స్థానిక టీడీపీ నాయకులకు చేరింది. దీంతో వారు ర్యాంపు వద్దకు చేరుకున్నారు. అప్పటికే యంత్రంతో సహా మూడు లారీలు నదిలోకి చేరుకోవడం, ఇసుక లోడింగ్ చేస్తున్న క్రమంలో వాటిని అడ్డుకొని బయటకు రాకుండా ట్రాక్టర్లను టీడీపీ శ్రేణులు అడ్డంగా పెట్టి నిలువరించాయి. సమాచారం పోలీసులకు అందించడంతో ఎస్ఐ మధుసూదనరావు సిబ్బందితో అక్కడికి చేరుకునేసరికి రహదారిపై ఉన్న మరికొన్ని లారీలను అక్రమార్కులు తీసుకెళ్లిపోయారు. యంత్రాన్ని కూడా దూరంగా జనసంచారం లేని తోటల్లోకి తరలించేశారు. విజయనగరానికి చెందిన ఇసుక లారీలు వచ్చాయంటే ఇక్కడ పక్కా ప్రణాళిక ప్రకారం దందా జరుగుతోంది. పట్టుబడిన మూడు లారీలను పోలీసు స్టేషన్ వద్దకు తీసుకువచ్చారు. విజయనగరం జిల్లా బాబామెట్ట గ్రామానికి చెందిన లారీ యజమానులు వేపల సూరిబాబు, లొడగల రాంబాబు, జగదీశ్వరరావులపై కేసు నమోదు చేసి, మూడు లారీలను సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కాగా జిల్లాలో పలుచోట్ల కొందరు వైసీపీ, టీడీపీ నేతలు కలిసి నాగావళి, వంశధార, బాహుదా నదుల్లోని ఇసుకను గుట్టుచప్పుడు కాకుండా తరలించేసి కాసులు చేసుకుంటున్నారు. అడ్డుకోవాల్సిన పోలీసులు సైలెంట్‌గా ఉంటున్నారు.

### నేటి నుంచి అమల్లోకి నూతన విధానం

నూతన ఇసుక విధానం జిల్లాలో సోమవారం నుంచి అమల్లోకి రానుంది. జిల్లాలో రెండు నిల్వ కేంద్రాల నుంచి సరఫరా చేసేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. దీనికి సంబంధించి జిల్లాస్థాయి ఇసుక కమిటీ ఆదివారం నిబంధనలు విడుదల చేసింది. ప్రస్తుత అవసరాల దృష్ట్యా నిల్వ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న ఇసుకను టన్ను రూ.340 ధరకు సామాన్యులకు సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు జిల్లాలో టెక్కలి, కొత్తూరు మండలం అంగూరులోని రెండు డిపోల్లో ఇసుక నిల్వలు ఉన్నట్లు కమిటీ గుర్తించింది. ఆయా చోట్ల నుంచి ట్రాక్టర్లు, లారీల ద్వారా ఇసుక తీసుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు. వినియోగదారులే వాహనాలను సమకూర్చుకోవాలని, రవాణా నిమిత్తం మెట్రిక్ టన్ను ఇసుకకు కి.మీ. రూ.4.30 చొప్పున చెల్లించాలని సూచించారు. నిల్వ కేంద్రాల వద్ద నగదు రహిత చెల్లింపులు మాత్రమే అనుమతించనున్నారు. క్యూఆర్ కోడ్ ద్వారా ఇసుక రుసుము చెల్లించాలని తెలిపారు.

తృతీయశ్రేణి నదులైన మహేంద్రతనయ, బాహుదా, పెద్ద గెడ్డ, కందివలస గెడ్డ, తదితర నదుల్లోని ఇసుకను యజమానులు తమ గృహ అవసరాలకు స్థానిక పంచాయతీ కార్యదర్శి అనుమతితో నాటుబండ్ల ద్వారా తీసుకువెళ్లొచ్చన్నారు. గృహ అవసరాలకు మించి ఇసుక నిల్వ చేస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు.

## జ్వరాలు.. పంజా




* సిక్కోలు ప్రబలుతున్న సీజనల్ జ్వరాలు
* కిటకిటలాడుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు
* మలేరియాతో ఒకరు, డయేరియాతో మరొకరు మృతి

**శ్రీకాకుళం, జులై 7 (వార్త):** జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. జ్వరాలతో పలువురు మంచం పట్టారు. కొందరు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. సరుబుజ్జిలి మండలంలోని వెన్నెలవలస గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న బిడ్డిక రిస్మిత (8) మలేరియా జ్వరంతో శ్రీకాకుళం రిమ్స్‌లో చికిత్స పొందుతూ శనివారం అర్ధరాత్రి మృతి చెందింది. మరో నలుగురు విద్యార్థినులు ఇదే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట మండలం అచ్చెబ గ్రామానికి చెందిన రిస్మిత మూడో తరగతిలో కొత్తగా చేరింది. ఇటీవల ఇంటికి వెళ్లి పాఠశాలకు వచ్చిన రిస్మితతో పాటు ఆరో తరగతి చదువుతున్న సవర ప్రభావతికి కూడా ఈ నెల 5న జ్వరం వచ్చింది. దీంతో సిబ్బంది వారిని స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. వైద్య సిబ్బంది రక్తనమూనాలు సేకరించారు. మలేరియా పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో వైద్యాధికారి సంతోష్‌కుమార్ సకాలంలో స్పందించి బాలికలను మెరుగైన చికిత్స కోసం రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రిస్మిత మృతి చెందింది. ప్రభావతికి చికిత్స అందిస్తున్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న 250 మంది విద్యార్థినులకు ఆదివారం రక్త పరీక్షలు చేశారు. వీరిలో ఆరో తరగతి విద్యార్థినులు సవర స్వప్న, కొండగొర్రె రిబి, సవర అంజలికి మలేరియా పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో వైద్యులు వెంటనే రిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. పిల్లలు జ్వరాల బారినపడుతుండడంతో తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. కాగా, గిరిజన బాలిక రిస్మిత మృతితో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి బొడ్డేపల్లి మీనాక్షి ఆదివారం ఉదయం ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. ఆ సమయంలో హెచ్ఎం, వార్డెన్, అధ్యాపకులు విధులకు హాజరుకాలేదు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వహించిన హెచ్ఎం, వార్డెన్, ఏఎన్ఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలికలు అల్పాహారం మాత్రమే తీసుకున్నారు. అనంతరం విధులకు హాజరైన సిబ్బందిని ప్రశ్నించారు. పిల్లల అల్పాహారం సమయంలో కూడా లేకపోవడం మీ బాధ్యతరాహిత్యానికి నిదర్శనమన్నారు. రాత్రివేళల్లో పూర్తిగా రక్షణ కొరవడినట్టు తెలుస్తుందన్నారు. పాఠశాల ఆవరణలో పారిశుధ్య లోపంపై ఆగ్రహించారు. రిస్మిత మృతిపై కలెక్టర్‌కు నివేదిక అందిస్తానని తెలిపారు. ఆమె వెంట జిల్లా మలేరియా అధికారి సత్యనారాయణ, స్థానిక వైద్యులు సంతోష్‌కుమార్, సాహితీ, ప్రియ దర్శిని ఉన్నారు.

### డయేరియా లక్షణాలతో వ్యక్తి మృతి

ఆమదాలవలస: వెదుళ్లవలస గ్రామానికి చెందిన బత్తుల లక్ష్మణరావు (47) డయేరియా లక్షణాలతో మృతి చెందాడు. రెండు రోజులుగా వాంతులు, విరేచనాలతో అనారోగ్యానికి గురైన లక్ష్మణరావును కుటుంబ సభ్యులు శ్రీకాకుళంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం అర్ధరాత్రి మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

### అదుపులో అతిసారం: డీఎంహెచ్‌వో

కోటబొమ్మాళి మండలం కొత్తపేట గ్రామంలోని కస్తూరిభా గాంధీ బాలికా పాఠశాలలో అతిసారం కేసులు పూర్తిగా అదుపులో ఉన్నాయని డీఎంహెచ్ఓ బి మీనాక్షి తెలిపారు. రెండు రోజుల క్రితం అక్కడ 10 మంది విద్యార్థులకు డయేరియా సోకగా అధికార యంత్రాంగం పకడ్బందీగా సహాయక చర్యలు చేపట్టడం, మెరుగైన చికిత్సలు అందించడంతో ఒక్కరు మినహా అందరూ డిస్చార్జ్ అయ్యారన్నారు. కేసుల సమాచారం తెలిసిన వెంటనే తిలారు పీహెచ్‌సీ వైద్యాధికారి, కొత్తపేట ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీ, ఆశలను అప్రమత్తం చేశామని ఆదివారం ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.

## సంద్రంలో తెప్ప బోల్తా!

### ఒక మత్స్యకారుడు మృతి, మరో నలుగురు సురక్షితం

**సోంపేట, జులై 7 (వార్త):** బారువ కొత్తూరు సముద్ర తీరంలో ఆదివారం తెప్ప బోల్తా పడిన ఘటనలో అదే గ్రామానికి చెందిన వలిశెట్టి తాతారావు (50) అనే మత్స్యకారుడు మృతిచెందగా. మరో నలుగురు సురక్షితంగా బయటపడ్డారు. ఆదివారం బడే కుమార్ స్వామి, బుడగట్ల పండయ్య, చెక్క దానయ్య, చెక్క సింహాచలంతో పాటు వలిశెట్టి తాతారావు తెప్పపై సముద్రంలో వేటకు వెళ్లారు. అలలు ఉధృతి ఒక్కసారిగా పెరగడంతో తెప్ప బోల్తా పడింది. ఇందులో ఉన్న నలుగురు మత్స్యకారులు చెల్లాచెదురై ఈదుకుంటూ తీరానికి సురక్షితంగా చేరగా, పోలిశెట్టి తాతారావుపై తెప్ప బోల్తా పడింది. దీంతో ఆయన గాయాలపాలయ్యాడు. అయినప్పటికీ ఈదుకుంటూ తీరానికి వచ్చేలోపే మృతి చెందినట్టు తోటి మత్స్యకారులు చెప్పారు. సమాచారం తెలుసుకున్న సోంపేట తహశీల్దార్, మెరైన్, బారువ పోలీసులు బారువ కొత్తూరు గ్రామానికి వచ్చి వివరాలు సేకరించారు. సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బారువ ఆసుపత్రికి తరలించి అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. అంత్యక్రియల్లో మత్స్యకార నాయకులు సూరాడ చంద్రమోహన్, వంక రామారావు, వాసుపల్లి అశోక్ , అమర లోకనాథం, జె పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. స్థానిక ఎమ్మెల్యే అశోక్‌తో మాట్లాడి మృతుని కుటుంబానికి ప్రభుత్వ సాయం రూ.10 లక్షలు అందించే ఏర్పాటు చేస్తామని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సూరాడ చంద్రమోహన్ భరోసా ఇచ్చారు.



## అదుపులో అతిసారం: డిఎంహెచ్ఓ

శ్రీకాకుళం, జులై 7 (వార్త): కోటబొమ్మాళి మండలం కొత్తపేట గ్రామంలోని కస్తూరిభా గాంధీ బాలికా పాఠశాలలో అతిసారం కేసులు పూర్తిగా అదుపులో ఉన్నాయని డిఎంహెచ్ఓ బి.మీనాక్షి తెలిపారు. రెండు రోజుల క్రితం అక్కడ 10 మంది విద్యార్థులకు డయేరియా సోకగా అధికార యంత్రాంగం పకడ్బందీగా సహాయక చర్యలు చేపట్టడం, మెరుగైన చికిత్సలు అందించడంతో ఒక్కరు మినహా అందరూ డిస్చార్జ్ అయ్యారన్నారు. కేసుల సమాచారం తెలిసిన వెంటనే తిలారు పీహెచ్‌సీ వైద్యాధికారి, కొత్తపేట ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీ, ఆశలను అప్రమత్తం చేశామని ఆదివారం ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. ఆ గ్రామం, పాఠశాలలో నీటి నమూనాలు, మలం నమూనాలు సేకరించి విశ్లేషణ కోసం జిజిహెచ్, శ్రీకాకుళంలోని మైక్రో బయాలజీ ల్యాబ్ కి పంపించామన్నారు. కొత్తపేట గ్రామంలో ప్రస్తుతం ఇంటింటి సర్వే జరుగుతోందని, ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించదానికి గ్రామంలో మైకింగ్, దండోరా వేసామన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని, అన్ని ఇళ్లలో కుండ క్లోరినేషన్ చేయాలని సూచించారు. రోగ లక్షణ కేసులకు ఇప్పటికే ఓఆర్ఎస్, జింక్ సల్ఫేట్ మాత్రలు పంపిణీ పూర్తి చేశామని మీనాక్షి వివరించారు.

# రోడ్డు గతుకు.. గతుకు..

# ప్రయాణం బితుకు..బితుకు...

**ఇది సంతబొమ్మాళి రహదారుల దుస్థితి**
**- చోద్యం చూస్తున్న ఆర్ అండ్ బి శాఖ**
**- మంత్రి చొరవ చూపాలని ప్రజలు విజ్ఞప్తి**





సంతబొమ్మాళి, జులై 7 (వార్త): మండలంలో ఏ గ్రామీణ రహదారి చూసిన బురద గుంటలు, గోతులే దర్శనమిస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాల నుండి మరమ్మత్తులకు నోచుకోని పలు రహదారులు పాదచారులకు సైతం దడ పుట్టిస్తూ దారుణంగా తయారయ్యాయి. నిత్యం రద్దీగా ఉండే సంతబొమ్మాళి - కోటబొమ్మాళి, వడ్డితాండ్ర -టెక్కలి, బోరుభద్ర - మేఘవరం, ఉదయపురం, నౌపడ - వెంకటాపురం రహదారులు పూర్తిగా పాడయ్యాయి. కోటబొమ్మాళి నుంచి సంతబొమ్మాళి పాలేశ్వరస్వామి ఆలయం వరకు రహదారిలో అడుగుకో గొయ్యి దర్శనం ఇస్తుంది. ఈ రహదారిలో బురద గుంతలను తప్పించబోయి వాహన చోదకులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. కోటబొమ్మాళి చెరువు వద్ద ఈ వర్షాలకు పెద్ద గుంతలు పడి చెరువులను తలపిస్తున్నాయి. అలాగే చిన్న ఖానాల వద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. ఈ రహదారి వెంబడి మూలపేట పోర్టుకు భారీ వాహనాలతో గ్రావెల్, ఇసుక, రాళ్లు తరలిస్తుండడంతో మరింత దారుణంగా తయారయ్యాయి. ఇకపోతే వడ్డితాండ్ర నుంచి రావివలస మీదుగా టెక్కలి వెళ్లే రహదారి గత కొన్నేళ్ళుగా మరమ్మతులు లేక అధ్వానంగా మారింది. అలాగే బోరుభద్ర నుంచి మేఘవరం, ఉదయపురం రోడ్లు బురద గుంతలను తలపిస్తున్నాయి. లక్ష్మీపురం జంక్షన్ నుంచి కాపు గోదాయవలస రోడ్డు నాలుగేళ్లు అయినా నేటికీ పూర్తి కాలేదు. నౌపడ - వెంకటాపురం రోడ్డు భావనపాడు అడ్డు రోడ్డు వరకు పూర్తిగా పాడయింది. రహదారి మధ్యలో పెద్ద పెద్ద గోతులు పడి వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారి వెంబడి బెర్మలు సక్రమంగా లేక పోవడంతో వాహనచోదకులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇవే కాకుండా ఏ గ్రామ రహదారులు చూసిన వాటి సొగసు చూడతరమా అన్న చందంగా ఉన్నాయి. గ్రామీణ రహదారులు ఇంత దుర్భరంగా ఉన్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప పట్టించుకొనే నాథుడే కరువయ్యారని సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. అతి దారుణంగా మారిన ఈ రోడ్డు విషయంలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవ చూపి మరమ్మత్తులు జరిపించాలని పలువురు ఆటో డ్రైవర్లు, వాహన చోదకులు స్థానికులు కోరుతున్నారు.

## ఆఫ్‌షోర్ రిజర్వాయర్ పనులను కలెక్టర్ పరిశీలన



పలాస, జూలై 7 (వార్త): మండలంలో రేగులపాడు వద్ద నిర్మాణం చేపడుతున్న ఆఫ్ షోర్ రిజర్వాయర్ నిర్మాణ పనులను ఆదివారం సాయంత్రం వంశధార అధికారులు, టిడిపి నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పరిశీలించారు. ఆఫ్‌షోర్ రిజర్వాయర్ పనులు ఎంత వరకు వచ్చాయి...? ఎంత శాతం పనులు చేయాల్సి ఉంది...? పనులు చేసేందుకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా...? ఇప్పటి వరకు ఎంత శాతం నిధులు మంజూరు అయ్యాయి...? కాంట్రాక్టర్ పనులు చేసేందుకు ముందుకు వస్తున్నారా...? నిర్వాసితులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించారా లేదా..? ఇంక ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..? తదితర అంశాలను వంశధార అధికారులను అడిగి తెలుసుకున్నారు. దీనిపై వంశధార టెక్కలి ఈఈ శేఖర్ ఇప్పటి వరకు 45 శాతం పనులు జరిగాయన్నారు. మెళియాపుట్టి మండలం వద్ద కొండకు టెన్నిలింగ్ ( కొండకు రంధ్రాలు) చేయాల్సి ఉందని, నిధులు లేక పోవడంతో పనులు నిలిచి పోయాయన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ మాట్లాడుతూ తాను జిల్లాకు కొత్తగా రావడం జరిగిందని, జిల్లా స్థితి గతులు తెలుసుకుంటున్నాని చెప్పారు. జిల్లాలో వంశధార, నాగావళి, మహేంద్ర తనయ, బహుదా నదులు ఉన్నప్పటికీ రిజర్వాయర్ లేక పోవడం వల్ల పంట భూములకు సాగునీరు పూర్తి స్థాయిలో అందడం లేదని విషయం తెలుసుకున్నానని చెప్పారు. త్వరితగతిన ఆఫ్ షోర్ రిజర్వాయర్ పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఆయనతో పాటు వంశధార ఎస్ఈ బి.రాంబాబు, ఈఈ శేఖర్, డిఈలు వెంకట కృష్ణ, కె.ధనుంజయ, రాజశేఖర్, ప్రేమ్, టిడిపి నాయకులు వజ్జ బాబూరావు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, టంకాల రవిశంకర్ గుప్తా, మల్లా శ్రీనివాసరావు, జనసేన నాయకులు డాక్టర్ వి.దుర్గారావు, కొరికాన శంకర్, డొక్కరి శంకర్, ఎం చిన్ని, తదితరులు పాల్గొన్నారు.

## గురువు రుణం తీర్చుకున్న విద్యార్థులు

సోంపేట, జులై 7 (వార్త): వారంతా 22 ఏళ్ల క్రితం 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు. తామంతా చదువుకున్న గురువు పదవి విరమణ చేశారని తెలుసుకుని అక్కడికి వెళ్లి సన్మానం చేసి గురుదక్షిణగా రుణం తీర్చుకున్నారు. సోంపేట మండలం జానకి నగర్ చెందిన గొరకల కామరాజు నడుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పని చేసి ఇటీవల పదవి విరమణ చేశారు. అయితే ఈయన మందస మండలం బాహాడపల్లి పాఠశాలలో పనిచేస్తున్నప్పుడు 2022లో ఆయన దగ్గర పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అంతా కలిసి సోంపేట మండలం తాళభద్ర తారకేశ్వరాలయం శివుని సమక్షంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఆలయ ప్రధాన అర్చకులు శివ స్వామి వేదమంత్రాలతో కామరాజు దంపతులకు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు హేమలత, మోహిని ,జ్యోతి, నాగమణి, నిర్మల ,తులసి, తోపాటు అనేకమంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## అమరావతి కోసం విరాళాలు సేకరణ



కొత్తూరు,జూలై 07 ( వార్త ): రాష్ట్ర రాజధాని అమరావతి అంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ముక్త కంఠంతో ఒకే నినాదంతో జరిగిన ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం అమరావతి కోసం నా వంతు అంటూ విరాళాలు సేకరిస్తున్నారు. పాతపట్నం శాసనసభ్యుడు మామిడి గోవిందరావు అద్వర్యంలో శనివారం కొత్తూరు మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు అగతముడి భైరగినాయుడు కుమారుడు అరుణ్ బాబు అమరావతి నిర్మాణం కొరకు తనవంతుగా 25,000 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అలాగే కొత్తూరుకి చెందిన టీడీపీ నాయకులు పెద్దిన అమర్ (అమర్ షాపి) 10,000 రూపాయలు అమరావతి నిర్మాణానికి తన వంతుగా విరాళాన్ని అందించారు.

## పలువురికి సీదిరి పరామర్శ



పలాస, జులై 7 (వార్త): వైయస్సార్ కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకులు బాడ జగన్నాయకులను, ఇటీవల జరిగిన చిన్న ప్రమాదంలో గాయమై ప్రస్తుతం ఇంటివద్ద ట్రీట్మెంట్ తీసుకుంటున్న పలాస-కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్లా గిరిబాబు కుమారున్ని పార్టీ నాయకులతో కలిసి మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పరామర్శించారు. అలాగే ఇటీవల కంటి ఆపరేషన్ చేసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మందస మండలం, పితాతోళి మాజీ సర్పంచ్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాడ జగన్నాయకులుని పార్టీ నాయకులతో కలిస పరామర్శించారు.

## థ్యాంక్యూ సీఎం సార్



శ్రీకాకుళం టౌన్, జులై 7 (వార్త): శ్రీకాకుళం నగర కార్పొరేషన్ పరిధి స్థానిక 80ఫీట్ రోడ్డులోని ఓ ప్రైవేట్ రెస్టారెంట్‌లో శ్రీకాకుళం జిల్లా డెఫ్ అండ్ డమ్ అసోసియేషన్ సభ్యులు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్‌కి ఆదివారం అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వికలాంగులకు, డెఫ్, వివిధ వైకల్యాలతో బాధ పడుతున్న వారికి పెన్షన్ మూడు వేల రూపాయల నుంచి ఆరు వేలకు పెంచిన సందర్భంగా నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. థ్యాంక్యూ సిఎం సార్ అనే కార్యక్రమంలో భాగంగా జరిగిన బ్లడ్ డొనేషన్ క్యాంప్‌లో శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దృష్టికి మామిడిపల్లి సమస్యలు



సోంపేట, జులై 7 (వార్త): మామిడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని నాలుగు గ్రామాల్లో నెలకొన్న అపరిష్కృతంగా ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని ఇఛ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాలం అశోక్ బాబుకు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. చిన్న మామిడిపల్లి సీసీ రోడ్డు, జక్కర వీధి సిసి రోడ్డు, స్మశాన వాటికకు రోడ్డు, పశువైద్యశాలకు వైద్యాధికారి, పంచాయతీ కార్యదర్శి తదితర సమస్యలపై ఎమ్మెల్యేతో చర్చించారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మల వీరస్వామి, దున్న వీరాస్వామి, గొరకల రామారావు, సంగారు ధర్మరాజు, రత్నాల వాసు,గేదల జనార్ధన, దాసరి బలరాం, గొరకల ఆనందరావు, సంగారు చిరంజీవి, గేదెల కూర్మా రావు, పాతని డిల్లేశ్వరరావు, సొర్ర రాము తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరి కుటుంబానికి అండగా భగత్ సింగ్ ట్రస్ట్



కొత్తూరు, జులై 07 (వార్త): భగత్ సింగ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సతివాడ గ్రామానికి చెందిన పున్నాన జయలక్ష్మి భర్త పున్నాన లక్ష్మణరావు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. ఇద్దరు పిల్లలతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్న భార్య పున్నాన జయలక్ష్మి గత కొంత కాలం నుంచి అనారోగ్యంతో మంచం పట్టింది. ఇద్దరు పిల్లలతో దిక్కుతోచని స్థితిలో ఉండగా ఆదివారం బాధిత కుటుంబాన్ని స్వయంగా ట్రస్ట్ సభ్యులు ఆ గ్రామానికి వెళ్లి వారి కుటుంబానికి 20 వేల రూపాయలు చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పొలినాయుడు, సంతోష్ పాత్రో, పి.రవి, యస్.హరి, సి.హెచ్ సింహాచలం, లోకేష్, పి.రమేష్, జడ్డు నాయుడు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే యం.జి.ఆర్ పరామర్శ

కొత్తూరు,జూలై 07 (వార్త ): పాతపట్నం శాసనసభ్యుడు మామిడి గోవిందరావు ఇటీవల కాలంలో మృతి చెందిన పలు కుటుంబాలను ఆదివారం ఆయా స్వగ్రామలకు వెళ్లి పరామర్శించారు. పాతపట్నం మండలం లోని రోముదల గ్రామానికి చెందిన మిరియాబిల్లి రాజేశ్వరరావు మాతృమూర్తి వెంకటమ్మ ఇటీవలే స్వర్గస్తులు కాగా ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. అలాగే బూరగాం గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి డాక్టర్ గడియ వెంకటరావు ఇటీవలే బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించగా ఆ కుటుంబాన్ని, పాతపట్నం మేజర్ పంచాయతీ దేవాంగుల వీధికి చెందిన అంకడాల మోహనరావు ఇటీవలే హార్ట్ స్ట్రోక్‌తో మరణించగా ఆ కుటుంబాన్ని, పాతపట్నం మేజర్ పంచాయతీ హనుమాన్ నగర్‌కి చెందిన జలారి చలమయ్య ఇటీవలే అనారోగ్యం కారణంగా మరణించగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## కలెక్టర్‌కు శుభాకాంక్షల వెల్లువ



నరసన్నపేట, జలుమూరు/ జులై 7 (వార్త): జిల్లా కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు వీఆర్వోల సంఘ సభ్యులుం మర్యాదపూర్వకంగా కలెక్టర్ కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు. వీఆర్వోల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెళ్ళ అప్పలనాయుడు, వీఆర్వోల సంఘ జిల్లా అధ్యక్షులు వంజరాపు రమేష్ కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు ప్రగడ వేణుగోపాలరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె. కె. ప్రసాద్, జిల్లా అసోసియేషన్ ప్రతినిధి శాస్త్రిలతో కూడిన ప్రతినిధి బృందం శుభా కాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్‌ను జిల్లా రెవెన్యూ అధికారులు తరపున సత్కరించారు. శ్రీకాకుళం జిల్లా అభివృద్ధికి వీఆర్వోల సంఘ ప్రతినిధులు, వీఆర్వోలు రెవెన్యూ విధుల నిర్వహణలో ప్రభుత్వానికి తమ సంపూర్ణ సహకారం అందజేస్తామన్నారు.

## అనారోగ్యంతో టీడీపీ నాయకుడు మృతి



ఆముదాలవలస, జులై 7 (వార్త): మండలంలో వెదుళ్లవలస గ్రామానికి చెందిన బత్తుల లక్ష్మణరావు (బుజ్జి) (47) అనారోగ్యంతో ఆదివారం ఉదయం మృతి చెందారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ మండల నాయకులు తమ్మినేని చంద్రశేఖర్ వెళ్లి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక మంచి టిడిపి నాయకుడిని పార్టీ కోల్పోయిందని అన్నారు. బుజ్జి కుటుంబానికి అన్ని వేళలా అండగా పార్టీ నిలుస్తుందని అన్నారు. గ్రామాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. బుజ్జి మృతి పట్ల ఎమ్మెల్యే కూన రవికుమార్ సంతాపం తెలిపారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు నివాళులర్పించారు.

## ఘనంగా బౌద్ధుల గురుపూర్ణిమ వేడుకలు



కొత్తూరు, జూలై 07 (వార్త): మండల కేంద్రంలోని విజ్ఞనభారతి విద్యాలయంలో ఆదివారం గురుపూర్ణిమ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తులసి వరప్రసాద్‌రావు మాట్లాడుతూ బౌద్ధ సంప్రదాయం ప్రకారం భారతదేశంలోని ఉత్తర ప్రదేశ్‌లోని సారనాథ్‌లో ఈ రోజున తన మొదటి ఉపన్యాసం ఇచ్చిన గౌతమ బుద్ధుని గౌరవార్థం బౌద్ధులు ఈ పండుగను జరుపుకుంటారని, అలాగే యోగ సంప్రదాయంలో సప్త ఋషులకు యోగ ప్రసారాన్ని ప్రారంభించినందున శివుడు మొదటి గురువుగా మారిన సందర్భంగా ఈ రోజును జరుపుకుంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ఎస్ విభాగ సేవ ప్రముఖులు సత్య, విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి గేదల మన్మదరావు, మన్యం జిల్లా గ్రామ వికాస్ ప్రముఖ్ హిమగిరి మాస్టర్, లోతుగెడ్డ భగవాన్ దాస్ నాయుడు, లోతుగెడ్డ తాత బాబు, బివికె ప్రిన్సిపాల్ కలమట శ్రీరాములు మొదలగు వారు పాల్గొన్నారు.

## ఇల్లు లేని కుటుంబానికి అండగా భగత్ సింగ్ ట్రస్ట్



కొత్తూరు, జులై 07 (వార్త): బాధితుల పక్షాన నిలుస్తూ తమకు తోచిన సహాయం దాతల సహకారంతో అందిస్తూ ప్రజల అభిమానం చూరగొంటున్న భగత్ సింగ్ ట్రస్ట్ ఆదివాసీ కుటుంబానికి అండగా నిలిచింది. సీతంపేట మండలం చిన్న బగ్గ గ్రామానికీ చెందిన గిరిజనుడు ఆరిక త్రినాథ్ ఇల్లు ఇటీవల ప్రకృతి వైపరీత్యంతో కూలిపోగా నిలువ నీడ లేకుండా పోయి ఎండ, వాన నుండి రక్షణ లేకుండా పోయింది. భార్యా, నలుగురు పిల్లలతో అదే ఇంట్లో నాన ఇబ్బందులు పడుతున్నారు. బాధిత కుటుంబ కష్టాలు స్వయంగా చూసిన పలువురు కొత్తూరు మండలంలోని భగత్ సింగ్ చారిటబుల్ ట్రస్ట్‌కు సమాచారం అందించారు. గత ఆదివారం అనగా జూలై 1వ తేది వారి ఇంటిని ట్రస్ట్ సభ్యులు స్వయంగా పరిశీలించి వారికి నిలువ నీడ కల్పించాలని నిర్ణయించారు. నూతన ఇంటి నిర్మించటంతో వారి ఆనందానికి అవధుల్లు లేకుండా పోయింది. ఆదివారం కుటుంబంతో సహా గృహప్రవేశ కార్యక్రమం, ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొత్తూరుకు చెందిన పలువురు దాతలు సహకారంతో జడ్డు రామకృష్ణ దుప్పట్లు అందజేశారు. మారుమూల గ్రామాలకు ప్రభుత్వాల కంటే ముందుగానే సహకారం అందిస్తూ ట్రస్ట్ సభ్యులు అందరూ కూడా పలువురి మన్ననలు పొందుతున్నారు.


## ఉద్దానం కిడ్నీ ఆస్పత్రిలో శాశ్వత డాక్టర్లు, సిబ్బందిని నియమించాలి

పలాస, జులై 7 (వార్త): ఉద్ధాన ప్రాంతంలో ఉన్న కిడ్నీ రీసెర్చ్ కేంద్రం ద్వారా వ్యాధి మూలాలు కనుగొని ప్రజలను ఆదుకోవడానికి ఉద్దేశించిన విధంగా ప్రభుత్వం అడుగులు లేవని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక నాయకులు ఎ.అజ శర్మ అన్నారు. కాంట్రాక్ట్ ఔట్ సోర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఆర్. సురేష్ బాబుతో కలసి కిడ్నీ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ 35 మంది డాక్టర్లు, ప్రత్యేక నిపుణులు 6 గురు వుండాలని చెప్తున్న 102 జిఓకి భిన్నంగా నేడు వుందని అన్నారు. 102 జిఓను యథా తథంగా అమలు చెయ్యకపోతే



కిడ్నీ మూలాలు తెలుసుకోవడం సాధ్యం కాదని వారు అన్నారు. ఇప్పటికే వేలాది మంది కిడ్నీ జబ్బులతో ఉద్ధానం ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని వారు అన్నారు. ఇప్పటి ప్రభుత్వం ఈ కిడ్నీ రీసెర్చ్ కేంద్రం ద్వారా మూలాలు కనుగొనే నిపుణులను నియమించి పూర్తి నివారణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. వీరితో పాటు ప్రజా సంఘాల నాయకులు బమ్మిడి ఆనందరావు, ఎన్.గణపతి, బి.సుగుణవతి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవార్లకు మొక్కులు చెల్లించిన టీడీపీ నేతలు







శ్రీకాకుళం టౌన్ జూలై 07, (వార్త): శాసన సభ్యునిగా గొండు శంకర్ భారీ మెజారిటీతో గెలుపొందిన నేపథ్యంలో టీడీపీ నాయకులతో కలసి గొండు శంకర్ అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. నగరంలోని కొత్తపేట గ్రామదేవతను దర్శించుకునేందుకు ఆదివారం విచ్చేసిన ఎమ్మెల్యే గొండు శంకర్, స్వాతి శంకర్ లకు టీడీపీ నాయకులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పురవీధుల్లో భారీ ఊరేగింపు నిర్వహించి అమ్మవారిని దర్శించుకుని చల్లదనం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా గ్రామీణ మండలం పెదపాడులో బరాటం రమణ ఆధ్వర్యంలో అమ్మవారి సంబరాలను తలపించేలా మొక్కు చెల్లించే కార్యక్రమంలో గొండు శంకర్ దంపతులు పాల్గొన్నారు. భారీగా తరలివచ్చిన మహిళలు, టీడీపీ నాయకులతో కలసి ముగ్రాటలతో ఊరేగింపుగా అప్పనమ్మ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి చల్లదనం చేకూర్చి మొక్కులు చెల్లించుకుని శంకర్ దంపతులు అప్పనమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## నల్లి రవి కుమార్ ఆధ్వర్యంలో డెంగీపై అవగాహన ర్యాలీ



పోలాకి/నరసన్నపేట/జలుమూరు జులై 7 (వార్త): పోలాకి పీహెచ్‌సీలో వైద్యాధికారి డా శ్రీనాథ్ పర్యవేక్షణలో ఆరోగ్య విస్తరణాధికారి డా నల్లి రవికుమార్ ఆధ్వర్యంలో డెంగీ అవగాహన సదస్సులు, ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా డా రవి కుమార్ మాట్లాడుతూ డెంగీ వ్యాధి రకాలు, లక్షణాలు, వ్యాప్తి, వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వ్యాధి నిర్ధారణ, చికిత్స గూర్చి సోదాహరణంగా వివరించారు. మానవాళిని కబలిస్తున్న ఈ వ్యాధి అర్బో వైరస్ అనే క్రిమి వల్ల కలుగుతుందని, పగటి పూట కరిచే ఎడిస్ ఆడ దోమ (టైగర్) ద్వారా ఈ వ్యాధి రోగినుండి ఆరోగ్యవంతునికి సంక్రమిస్తుందని ఉన్నట్టుండి అధిక జ్వరం రావడం, 2 కనుబొమ్మల మధ్య తల నొప్పి, కంటి లోపల నొప్పి కను కదలికలు తగ్గడం, కండరాల, కీళ్ల నొప్పులు, ఆరల్జియా, మాయల్జియా, రక్త కణాలు ఎక్కువ సంఖ్యలో తగ్గడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. దీనికి స్వంత చికిత్స చేయకూడదని, నొప్పి నివారణ మందులు, అస్ప్రిన్, బ్రుఫెన్‌లు వాడకూడదని చెప్పారు. దోమల నివాసాలను తొలగించుట, డ్రమ్ములు, పూలకుండీలను పరిశుభ్రం చేయాలని, నీటి నిల్వలు మీద మూతలు పెట్టాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. అనంతరం సిబ్బంది గ్రామస్థులతో కలిసి డెంగీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ జరగడానికి ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర శేఖర్ బాబు, బరాటం లక్ష్మి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు ఆరోగ్య శాఖ సిబ్బందితో మానవహారం నిర్వహించారు.

## రాధాకాంత స్వామి ఆలయ ప్రతిష్టా మహోత్సవం



శ్రీకాకుళం/ బూర్జ జులై 7 (వార్త): శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలం ఉవ్వపేట గ్రామంలో ఆదివారం శ్రీ రాధాకాంతస్వామి ఆలయ ప్రవేశ ప్రతిష్టా మహోత్సవం వైభవంగా నిర్వహించారు. 18వ శతాబ్దంలో నిర్మించిన ఈ ఆలయం ఎంతో మహిమాన్యత కలిగిన ఆలయంగా ప్రసిద్ధి గాంచింది. బూర్జ, పాలకొండ, రేగిడి ఆమదాలవలస, ఆమదాలవలస నియోజక వర్గం పరిధిలో వివిధ ప్రాంతాల నుండి తండోప తండాలుగా భక్తులు తరలి వచ్చి ఇక్కడ పూజలు అభిషేకాలు అర్చనలు చేయటం ఎన్నో ఏళ్లుగా వస్తున్న సాంప్రదాయం.. అట్లాంటి చారిత్రిక నేపథ్యం కలిగిన రాధా కాంత స్వామి వారి ఆలయాన్ని పునః ప్రతిష్ట చేయాలని ఉవ్వపేట గ్రామస్థులు ముందుకు వచ్చి కమిటీ ఏర్పాటు చేసుకొని ఇట్లాంటి ఆలయాన్ని కాపాడుకోవాలనే తపన తాపత్రయంకు ప్రత్యేక ధన్యవాదాలు స్వామీజీ గోపాల్ దాస్ మహరాజ్ తెలిపారు. ఆసాడసుద్ద విధియను పురస్కరించుకొని ఆదివారం వువ్వపేట గ్రామంలో దేశంలో వివిధ ప్రాంతాల నుండి వొచ్చిన స్వామీజీల చేతులమీదుగా రాధాకాంతస్వామి ఆలయ ప్రతిష్టా మహోత్సవం కనుల పండువగా జరిగింది. కమిటీ పెద్ద విశ్వంభర సాహు సారధ్యంలో ఈ ప్రతిష్టా మహోత్సవం వైభవంగా నిర్వహించారు.. అంతకన్నా ముందు అఖండ హరినామ సంకీర్తన, అఖండ దీపారాధన శాస్త్రోక్తంగా పూజలు చేశారు. బృందావనం నుండి వొచ్చిన శ్రీ మహనితి మధన్ గోపాల్ దాస్.. ఉత్తర ప్రదేశ్ నుండి వొచ్చిన శ్రీ పద్మ చరణ్ దాష్ ఒడిస్సా నుండి వొచ్చిన శ్రీ రామానంద్ దాస్ దేవ్ మహరాజ్ తదితరులు పర్యవేక్షణలో రాధా కాంత స్వామి ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



నరసన్నపేట, జలుమురు/ జులై 7 (వార్త): నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి పోలాకి మండలం, కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన గృహాలు వాటి నిర్మాణాలు పరిస్థితి, మంజూరైన బిల్లులు వివరాలు నియోజకవర్గంలో ప్రస్తుతం ఇల్లులేని నిరుపేదలకు మంజూరు చేయవలసిన గృహసముదాయాలు, అందుబాటులో ఉన్న ఇండ్ల స్థలాల వివరాలు, ప్రస్తుత నిర్మాణ దశలో ఉన్న కాలనీలలో మౌలిక వసతులు కల్పన మొదలగు విషయాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. నరసన్నపేట నియోజక వర్గంలో గృహవసతి లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు చేసేందుకు కార్యాచరణ రూపొందించాలని అధికారులకు ఆదేశించారు. నిరుపేదల ఇళ్ల నిర్మాణాల్లో పాటించవలసిన నియమ నిబంధనలు, బడుగు బలహీనవర్గాలకు అందిస్తున్న గృహ సముదాయ నిర్మాణాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ బి.నగేష్, డిఈ అప్పారావు, ఏ ఈ లు ఎ.శంకర్రావు, ప్రసాదు వర్క్ ఇన్స్పెక్టర్లు వై.చిన్నారావు, ఎంవీ అప్పారావు, ఈ. రమణమూర్తి సిబ్బంది పాల్గొన్నారు.

## జ్ఞాన భారతి ఓ ప్రయోగశాల




ఇచ్ఛాపురం, జులై 06, (వార్త): జ్ఞాన భారతి స్కూల్ ఓ ప్రయోగశాల అని జేసిఐ ఇంటర్నేషనల్ ప్రతినిధి పూసర్ల రజిత అన్నారు. పాఠశాలలో జులై మాసానికి సంబంధించి మోటివేషన్ క్లాసెస్‌లో భాగంగా శనివారం జెసిఐ ట్రైనర్స్ పూసర్ల రజిత, రూప, అమీనాలతో మోటివేషన్ క్లాసెస్ పాఠశాల సెక్రటరీ, సీఈవో జోహార్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్టడీ స్కిల్స్, మెమొరీ టెక్నిక్స్, కెరీర్ గైడెన్స్, టైం మేనేజ్మెంట్ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రైనర్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఇందు భూషణ్ పండా, హెడ్ మిస్ట్రెస్ రషీదా సుల్తానా,మేనేజర్ ప్రమోద్ కుమార్, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్, ఇచ్ఛాపురం జెసిఐ అధ్యక్షుడు టి. షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## భక్తుల జన సందోహం నడుమ...

# కదిలిన జగన్నాథుని రథం



పలాస జూలై 7( వార్త): స్థానిక సీతారామాలయం ప్రాంగణంలో వెలసి ఉన్న జగన్నాథస్వామి మందిరం నుంచి జగన్నాథ రథయాత్ర ఆదివారం సాయంత్రం ఘనంగా ప్రారంభమైంది. రైల్వే ఆసుపత్రి రోడ్ లో ఉన్న గుండిచా మందిరం వరకు ఈ యాత్ర కొనసాగింది. జై జగన్నాథ్ అంటూ భగవన్నామస్మరణతో భక్తులు తన్మయం పొందారు. జగన్నాథ రథయాత్ర ఒడిశా పూరిలో జరుగుతున్న విధం గానే గత 26 ఏళ్లుగా పలాసలో నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం రథం వద్ద ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుంచి ఆలయంలో కొలువైన జగన్నాథుడు, బలభద్రుడు, సుబద్ర దారు విగ్రహాలను మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించి రథంపై ఉంచారు. అనంతరం మందిర ధర్మకర్తలతో రథాన్ని బంగారు చీపురుతో శుభ్రం చేసారు. జై జగన్నాథ్ అనే నినాదంతో రథాన్ని అక్కడ నుంచి నేరుగా కిలోమీటరు దూరంలో ఉండే రైల్వే ఆసుపత్రి ప్రాంగణం వద్ద ఉన్న గుండిచా మందిరం వరకూ తీసుకువెళ్లారు. భక్తుల దర్శనం కోసం రథంపైనే విగ్రహాలను పెట్టి పూజలు చేసారు. సాయంత్రం వాటిని గండిచా మందిరం లోకి తరలించారు. జగన్నాథ రథాయాత్ర తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. మందిర ప్రధాన కార్యదర్శి గిన్ని జయశంకర్రెడ్డి కొబ్బరికాయ కొట్టి రథోత్సవాన్ని ప్రారంభించారు. కాశీబుగ్గ పోలీసుల ఆధ్వర్యంలో గట్టి బందో బస్తు ఏర్పాటు చేశారు.

గార, జూలై 7 వార్త: గార మండలం కళింగపట్నం, పెద్దపల్లి పేటలో వేంచేసి ఉన్న సుభద్రా సహిత బలభద్ర శ్రీ జగన్నాథ స్వామి వారి దేవాలయంలో రథయాత్ర ఉత్సవాలను నిర్వహించనున్నారని సర్పంచ్ తమ్మిన మౌనిక రాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం లంకాం గ్రామస్తులచే కోలాటం ,రాధాకృష్ణ పేట వారిచే భజన మంగళ వాయిద్యాలతో స్వామివారిని ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు పొట్నూరు కృష్ణమూర్తి, మందుల అనాజీరావు, గ్రామ పెద్దలు తమ్మిన రాజు, పొట్నూరు విన్నారావు పాల్గొని



మారు దశమి వరకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ భక్తులు పాల్గొన్నారు.

సోంపేట, జులై 7 (వార్త): పురాణ ప్రసిద్ధిగాంచిన బారువ జగన్నాథ స్వామి ఆలయం నుంచి రథయాత్ర ఆదివారం సాయంత్రం అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో వేలాది మంది భక్తులు సమక్షంలో ఊరేగింపుగా గుడించా మందిరానికి చేరింది. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో బారువ పోటెత్తింది. ఆదివారం సాయంత్రం స్వామివారు రథంపైకి వచ్చారు. సోమవారం నుంచి వివిధ అవతారాల్లో భక్తులకు



దర్శనమిస్తారని ఆలయ అర్చకులు తెలిపారు. జగన్నాథ స్వామి సుభద్ర, బలబద్ర శయనమందిరం నుంచి ప్రారంభమైన రథయాత్ర కన్నవారి ఇంటికి చేరింది. పూరి తర్వాత అంతటి ప్రాధాన్యత బారువ జగన్నాథ ఆలయానికి ఉండటంతో భక్తులు భారీ సంఖ్యలో పోటెత్తారు.

సంతబొమ్మాళి, జులై 7 (వార్త): మండలంలో గల కోటపాడు కొత్తూరు, వడ్డితాంద్ర, నౌపడలో రథయాత్ర ఉత్సవాలు వేదపండితులు, ఆలయ పురోహితులు ఆద్వర్యంలో ఘనంగా ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ రధాయత్ర గ్రామంలో అన్ని విధుల్లో భక్తులకు స్వామి వారు దర్శినమించారు. అలాగే ఈ రథయాత్రలో గ్రామస్థులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ రథయాత్ర ఉత్సవాలు ఆదివారం నుంచి నిర్వ



హించటం జరుగుతుందని మండల ప్రజలు, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. నౌపడ శ్రీ లక్ష్మీ నారాయణ మఠం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో అర్చకులు నగేష్ శర్మ జగన్నాథ స్వామి నవరాత్రుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కంచిలి, జూలై 7 (వార్త): కంచిలిలో కలియుగ ఆరాధ్య దైవం జగన్నాథ స్వామి రథయాత్ర కార్యక్రమం ఘనంగా జరిగింది. మట్టం కంచిలిలో గల




జగన్నాథ స్వామి దేవాలయం నుండి వరకు వేలాదిమంది తోడుగా జగన్నాధుని రథం చక్రాలు కదిలాయి. భక్తులు జగన్నాథ బలభద్ర సుభద్రాలను దర్శించుకొని జగన్నాథం నామ స్వరాన్ని ఆలపించారు.

జలుమురు, జూలై 7 (వార్త): శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలం మరియవలస పంచాయతీ బైరాగిపేట గ్రామంలో ఆదివారం నుండి శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. కార్య నిర్వహణ అధికారి ప్రభాకర్ రావు,గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంకి 15 గ్రామాల నుంచి భక్తులు విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారి తీరు వీధి అంగరంగ వైభవంగా జరిగింది.



మబుగం గ్రామం నుంచి భక్తులు వొచ్చి కోలాటం నాట్యమండలి ప్రదర్శన చేశారు. పది రోజులు పూజా కార్యక్రమాలు 10 అవతారాలు ఉంటాయని ఆయన తెలిపారు. మారు దశమి రోజు మధ్యాహ్నం 11:30 నుంచి అన్న ప్రసాదం పూరి నుంచి తెచ్చి ఇక్కడ పంపిణీ చేస్తామని ఆలయ అర్చకులు సీతారాం మొహంతి దాస్ తెలిపారు.

మందస, జులై 7 (వార్త): శ్రీ జగన్నాథుని రథయాత్ర ఘనంగా ప్రారంభమయ్యింది. బలభద్ర, సుభద్ర సమేత శ్రీజగన్నాథుడు మందస బస్టాండ్లోని జగన్నాథ కాంప్లెక్స్ నుంచి భక్తుల పూజలు అందుకుంటూ శ్రీరాజా శ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద గల శ్రీబాలాజీ ఆలయం వరకు రథంలో వెళ్లాడు. బలరాముడు, శ్రీకృష్ణుడు ఆహ్వానం మేరకు



జగన్నాథుడు అత్తవారింటికి వెళ్తాడని భక్తుల నమ్మకం. ప్రతీ ఇంటి వద్ద రథాన్ని నిలుపగా మహిళలు పసుపు, కుంకుమ, ధూప, దీప, నైవేధ్యాలు పూజులు చేశారు. కాగా, స్వామివారి రథయాత్ర ప్రారంభం అనంతరం మరుసటి రోజు నుంచి అన్ని ప్రాంతాల్లో అవతారోత్సవాలు జరుగుతుండగా, మందసలో అందుకు విరుద్ధంగా తొమ్మిది రోజుల పాటు స్వామివారు శ్రీబాలాజీస్వామి ఆలయంలో ఉండి, తిరిగి ఆలయానికి చేరుకున్న అనంతరం మందసలో శ్రీజగన్నాథుని దశావతారాల ఉత్సవాలు జరుగుతాయి. రాజుల కాలం నుంచి ఇదే సంప్రదాయం కొనసాగుతోంది.

## జయహెూ....జగన్నాథ

**హిరమండలం, జూలై 7 (వార్త):**జయహెూ....జగన్నాధా....జయజయ జయహెూ జగన్నాధా అంటూ భక్తుల జయజయ ద్వానాల మద్య జగన్నాధుని రథ చక్రాలు కదిలాయి.ఈ మేరకు భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు.ఆదివారం మండల కేంద్రంలో ఆశేష జనసందోహం నడుమ ఘనంగా రథాయాత్ర ప్రారంభమైంది.మండలంతో పాటు చుట్టు పక్క ప్రాంతాలకు చెందిన ప్రజలు తరలివచ్చారు.దేవాలయంలో జగన్నాధ,బలభద్ర,సుభద్రలకు ఆలయ అర్చకులు శ్రీనివాస పాడి,సురేష్ పాడిలు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.అనంతరం స్వాములను రథంపై ప్రతిష్ఠించి మంగళహారతి చేపట్టారు.ఈమేరకు అలికాం - బత్తిలి ప్రధాన రహదారిలో పాతబస్టాండ్ నుంచి అంధవరపు వీధి వరకు రథాయాత్ర నిర్వహించారు.అనంతరం స్వాములకు గుడించా మందిరానికి తరలించారు. జగన్నాధ రధోత్సవంలో పాతపట్నం నియోజకవర్గ శానససభ్యుడు మామిడి గోవిందరావు పాల్గోని పూజలు చేశారు.





జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## 22వ వార్డులో బాలసంజీవిని పంపిణీ



ఇచ్చాపురం, జూలై 06, (వార్త): మున్సిపాలిటీ పరిధి 22వ వార్డులో గర్భిణీ బాలింతలకు బాల సంజీవిని పౌష్టిక ఆహారాన్ని 22వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో కౌన్సిలర్ కాళ్ళ దీలిప్ కుమార్ శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జ్యోతి, సురేఖ ఫాతిమా, కోమలి పుణ్య పాల్గొన్నారు.

## కోడి రామ్మూర్తి స్టేడియంను పరిశీలించిన కలెక్టర్



శ్రీకాకుళం, జూలై 7 (వార్త): పట్టణంలో శ్రీ కోడి రామ్మూర్తి స్టేడియంను జిల్లా కలెక్టర్ స్విప్నిల్ దినకర్ సందర్శించారు. స్టేడియం పున: నిర్మాణాలపై ఆర్అండ్బీ ఎస్ఈ జాన్ సుధాకర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఇతర విషయాలను డీఎస్డీఓ శ్రీధర్‌రావును అడిగి తెలుసుకున్నారు. ఇన్‌డోర్‌లో ఏఏ క్రీడలకు అవకాశం వుంది, అవుట్‌డోర్‌లో ఏఏ క్రీడలకు సదుపాయాలు కల్పిస్తున్నారు, క్రీడాకారులకు జిమ్, టాయిలెట్స్ ఎక్కడ కల్పిస్తున్నది అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్అండ్బి ఈఈ రవినాయక్, వాలీబాల్ కోచ్ కె.హరి, ఖేలో ఇండియా కోచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 17వ వార్డులో విద్యుత్ స్తంభాలు మార్చండి



ఇచ్చాపురం, జులై 07, (వార్త): మున్సిపాలిటీ పరిధి 17వ వార్డులో విద్యుత్ స్తంభాలు మార్చాలని టిడిపి ఇంచార్జ్ జన్నెల సంతోష్ యాదవ్ కోరారు. 17వ వార్డు పరిధిలో గల కొన్ని విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరుకోవడంతో ఎలక్ట్రికల్ ఏఈ కిల్లి గోవిందరావు దృష్టికి తీసుకుని వెళ్ళారు. సదరు ప్రదేశాలకి తీసుకువెళ్లి దగ్గర ఉండి పరిస్థితిని చూపించారు. నెల రోజుల్లో ఈ సమస్యకు పరిస్కారం చూపిస్తానని ఏ ఈ చెప్పినట్లు చెప్పారు.

## రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా రాజ్ కుమార్



ఇచ్చాపురం, జులై 06, (వార్త): రోటరీ క్లబ్ ఆఫ్ ఇచ్చాపురం 2024-2025 ప్రెసిడెంట్‌గా మాచర్ల రాజ్ కుమార్, సెక్రటరిగా దినేష్ కుమార్ పైడిశెట్టి, ట్రెజరర్ గా మాటూరు నవీన్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ గా కేటేపల్లి వెదవ్యాస్, ఎగ్జిక్యూటివ్ సెక్రెటరీ లింగం చిరంజీవిరావులను క్లబ్ సభ్యులు ఎన్నుకున్నారు. స్థానిక ఆర్జె ఫంక్షన్స్ హాల్‌లో చీఫ్ గెస్ట్‌గా పూర్వ డిస్ట్రిక్ట్ గవర్నర్ విశ్వనాథ్ గెస్ట్ అఫ్ హానర్‌గా అసిస్టెంట్ గవర్నర్ ఊనా రజనీకాంత్, స్పెషల్ గెస్ట్‌గా జే సి ఐ పాస్ట్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రజిత పూసర్ల, రోటరీ క్లబ్ సభ్యులు సమక్షంలో పదవీ ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా పురుషోతపురంలో 3 లక్షల ఖర్చుతో బాటసారుల కోసం, అక్కడ ప్రజల అవసరాల్ని దృష్టిలో ఉంచుకొని నూతన బస్సు షెల్టర్‌ను నిర్మించారు. గ్రామ పెద్దలు, చీఫ్ గెస్ట్ విశ్వనాథ్ చేతుల మీదుగా బస్ షెల్టర్‌ను ప్రారంభించారు. అలాగే ఇచ్చాపురం దాసన్నపేట జంక్షన్, గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డులో సైన్ బోర్డులు క్లబ్ సభ్యులు ఏర్పాటు చేసారు.

## బుడ్డేపు పేటలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి



ఇచ్చాపురం, జులై 07, (వార్త): మండలం బుద్దెపు పేటలో జన సంఘ్ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో జరిగాయి. ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి వల్లంపాటి కృష్ణ ప్రసాద్, రత్నాల నారాయణ చౌదరి, శంకర్ నారాయణ, నీలవేణి, చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవం



శ్రీకాకుళం, జూలై 7 (వార్త): 33వ డివిజన్ గూనపాలెం పరిధిలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ పెద్దలు ఇద్దుమల్ల సుజాత మాదిగ, పోట్నూరు చిన్నరి, దీర్ఘశి హరీష్ కుమార్ మాదిగ, పొట్నూరు రాజు మాదిగ, కుర్మణా రామారావు మాదిగ, బోసు మన్మధ మాదిగ, దీర్ఘశి తిరుమల రావు మాదిగ, విజయ మాదిగ, లక్ష్మణ రావు మాదిగ, త్రినాథ మాదిగ, రవి మాదిగ, శోభన్ మాదిగ, బాలమ్మ మాదిగ, అరుణ్ మాదిగ, లీలయ్యా, గోర అనిల్ కుమార్ మాదిగ, దుర్గా రావు మాదిగ, రంజిత్ మాదిగ, రాజా మాదిగ, రాజు తదితరులు పతాకావిష్కరణ చేశారు.

# మంజూష ఐకానిక్‌కు పూర్వ వైభవం

## ప్రారంభమైన నిర్మాణం పనులు





మందస, జులై 7 (వార్త): శ్రీకాకుళం జిల్లా చరిత్రలో అదో ఐకానిక్ భవనం. మంజూష(మందస) సంస్థానాన్ని శ్రీనివాసమహరాజు పరిపాలించే కాలంలో ఆ విద్యాలయాన్ని నిర్మించారు. పది కాదు, 20 కాదు... 125 ఏళ్ల చరిత్రను సొంతం చేసుకున్న ఆ చదువులతల్లిని బాగు చేయడానికి అదే విద్యాలయంలో చదువుకున్న విద్యార్థులు, దాతలు ముందుకు వచ్చారు. దీంతో ఆ బడి పున:వైభవం సంతరించుకుంటోంది. వివరాలిలా ఉన్నాయి. మందస పట్టణంలోని శ్రీరాజా శ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాలు శ్రీరాజ శ్రీనివాస రాజమణిదేవ్ హయాంలో నిర్మించబడింది. పాఠశాల ముందు భాగాన్ని ఎంతో అందంగా నిర్మించారు. వందేళ్లు దాటడంతో అప్పటి నిర్మాణం శిథిలావస్థకు చేరుకోవడం ప్రారంభమైంది. సమస్యను గుర్తించిన పూర్వ విద్యార్థులు తాము చదివిన విద్యాలయాన్ని బాగు చేయడానికి ముందుకు వచ్చారు. ఆరు పదులు దాటిన విద్యార్థులు కూడా ఉల్లాసంగా, ఉత్సాహంగా భాగస్వామ్యులు కావడంతో పాఠశాల ముందరి భాగంగా నిర్మాణం పనులు చకా, చకా సాగుతున్నాయి. ఇదే పాఠశాలలో చదువుకుని, ఎక్కడెక్కడో ఉన్న పూర్వ విద్యార్థులు, విదేశాల్లో పని చేస్తున్న ఉద్యోగులు, దాతలు ఈ పాఠశాల తమదన్న భావనతో, సాయం చేస్తున్నారు. మందస హైస్కూల్ ఓల్డ్ బిల్డింగ్స్ రిస్టోరేషన్ ఫోరం పేరుతో ఓ వాట్సప్ గ్రూపును ఏర్పాటు చేయడంతో ఎంతో చరిత్ర కలిగిన ఈ విద్యాలయాన్ని కాపాడడానికి మార్గం సుగమం అయ్యింది. ప్రొఫెసర్ పట్నాల మోహనరావుఆచారి మార్గ నిర్దేశకునిగా.. పాఠశాల పూర్వ వైభవం సంతరించుకో బోతుంది. ఇప్పటికే నిర్మాణం పనులకు ఇతర ప్రాంతాల నుంచి సాంకేతిక నిపుణులను రప్పించి, యధాతథంగా ఐకానిక్ భవనాన్ని నిర్మించడానికి ఫోరం, గ్రామపెద్దలు, స్థానికులు ప్రయత్నాలు చేస్తున్నారు. తమకు విద్యాబుద్దులు నేర్పిన చదువుతల్లి రుణం తీర్చుకోవడానికి ఇటు పూర్వ విద్యార్థులు, దాతలు, అటు అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా సహరిస్తున్నారు. రాజులు, జమీందాలు హయాంలో ఓ వెలుగు వెలిగిన ఈ విద్యాలయం ముందు భాగంగా మళ్లీ అప్పటి రూపురేఖలు సంతరించుకుంటాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేస్తాం

## ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం, జూలై 7 (వార్త): శ్రీకాకుళం పట్టణం, జిల్లా పరిషత్ ఎదురుగా ఉన్న ఏపీహెచ్‌బీ కాలనీలో గాయత్రి ఉమెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ డిపార్ట్‌మెంట్ ద్వారా టైలరింగ్, అండ్ ఫ్యాషన్ గార్మెంట్స్ తయారీలో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అలాగే బీజేపీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించారు. గాయత్రి ఉమెన్ అసోసియేషన్ అధ్యక్షులు శవన ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్, అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు బిర్లింగి ఉమామహేశ్వర రావు, అంబటి లక్ష్మి రాజ్యం, విభూది సూరిబాబు, మధుసూదనరావు, శవన వెంకటేశ్వరరావు, దండి రాజు, శ్రీను, నక్క శంకర్రావు, పేకల మధు, వేల్పుల గోవిందు నూకల రోహిత్ కళావతి, పేట పద్మ, కతారి కమలతో పాటు విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే అన్నారు.

## నిధులు మంజూరుకు కృషి: కలెక్టర్



శ్రీకాకుళం, జులై 07, (వార్త): శ్రీకాకుళం పట్నం డే అండ్ నైట్ జంక్షన్ వద్ద నాగావళి నదిపై ఉన్న వంతెనకు ఎగువ భాగమున శ్రీకాకుళం పట్టణ తాగునీటి అవసరములు తీర్చుటకు నాగావళి నదికి అడ్డుగా శ్రీకాకుళం మున్సిపాలిటీ ఒక డైక్ నిర్మాణం గతంలో చేపట్టారు. అయితే సదరు డైక్ నిర్మాణంలో ఉండగా 2021 సంవత్సరంలో నాగవలి నదికి వచ్చిన వరద కారణంగా డైక్‌కు ఎడమవైపున ఉన్న నాగవలి నది ఎడమ గట్టు పూర్తిగా కోతకు గురై అక్కడ ఉన్న ప్రహరీ కూలిపోయి శ్రీకాకుళం పట్టణంలోకి, కోడి రామ్మూర్తి స్టేడియంలోకి వరద నీరు ప్రవహించింది. తదుపరి జిల్లా కలెక్టర్ వారు ఆదేశాల మేరకు శ్రీకాకుళం మున్సిపాలిటీ వారు నిధులు మంజూరు చేయగా సదరు డైక్ ప్రదేశం నుంచి వంతెన వరకు ఇసుక బస్తాలతో తాత్కాలిక వరద కట్టను వేసి ప్రవాహాన్ని మళ్లించి శ్రీకాకుళం పట్టణమునకు వరద ముప్పు లేకుండా చేయడం జరిగింది. తదుపరి పూర్తిస్థాయి రక్షణ కొరకై నాగావళి నదికి ఎడమవైపున డైక్ వద్ద నుంచి వంతెన వరకు రక్షణ గోడ నిర్మాణం కొరకు టీఆర్ 27 నిధులలో సుమారు 5 కోట్ల 75లక్షలతో పనులు ప్రతిపాదించడం జరిగింది. నిధులు మంజూరు కానందున శాశ్వత పనులు చేపట్టడం జరగలేదు. ప్రస్తుత శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ వారు సదరు డైక్ ప్రాంతాన్ని పరిశీలించి ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లి తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413